## నోటిఫికేషన్ నెంబర్: 87/DW&CDA/DCPU/2022/తేది:13.02.2024

ఈ కార్యాలయం వారు జారీ చేసిన నోటిఫికేషన్ నెంబర్:87/DW&CDA/DCPU/2022 తేది:22.1.24 నాడు వెలువడిన ప్రకటన కొనసాగింపుగా పరిపాలన కారణములవలన సోషల్ వర్కర్ కం ఇ.సి.ఇ. పోస్ట్ ఓపెన్ కేటగిరి క్రింద దరఖాస్తులను స్వీకరించు సమయము తేది.14.02.2024 నుండి 18.02.2024 వరకు అనగా మరొక 5 రోజులు అదనంగా కల్పించడమైనది అభ్యర్థులు గమనించగలరు.

విద్యార్హత :సోషల్ వర్క్/సోషియాలజీ/సోషియల్ సైన్సెస్ నందు ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి డిగ్రీ పట్టభద్రులై ఉండవలెను.కంప్యూటర్ వర్క్ ప్రావీణ్యము మరియు అనుభవం పై ప్రాధాన్యత ఇవ్వబడును.

వయస్సు : 01.07.2023 నాటికి 25 – 42 లోపు ఉండాలి.

మినహాయింపు : ఎస్.సి./ఎస్.టి./బి.సి. లకు 5 సం. సడలింపు.

అభ్యర్థులు ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ, రూము.నెం:122, కర్నూలు (కలెక్టరేట్) వారి కార్యాలయములో ధరఖాస్తు సమర్పించి రశీదు పొందవలెను.

అభ్యర్థి తన సొంత చిరునామా గల రెండు కవర్లకు తగిన స్టాంపులు అతికించి ధరఖాస్తుకు జతపరచవలెను.అభ్యర్థి యొక్క వివరములు నిర్దిష్ట ఫార్మెట్ లో వ్రాసి ఫోటో అతికించవలెను.

జతపరచవలసిన ధ్రువపత్రములు: 1.విద్యార్హత 2. కులము 3. పుట్టిన తేది 4. నివాస ధ్రువపత్రము 5.పాస్ పోర్టు సైజు (2). ధరఖాస్తు వెంట ధ్రువపత్రముల జిరాక్స్ కాపీలను (గెజిటెడ్ అధికారితో సంతకం చేయించి) జతపరిచి, కార్యాలయపు పనిదినములలో ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ, కర్నూలు తేది: 18.02.2024 సాయంత్రము 5.00 గంటల లోపల సమర్పించవలెను.
మిగతా వివరములు కొరకు కర్నూలు వెబ్ సైట్ http://kurnool.ap.gov.in ను గమనించగలరు.

అభ్యర్థులు ఈ నెల తేది:14.02.2024 నుండి 18..02.2024 లోగా (పని దినములలో మాత్రమే) ఉదయం 10.30 నుండి సాయంత్రము 5.00 వరకు కలెక్టరేట్ లోని స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖా కార్యాలయం, రూమ్.నెం.122, కుర్నూలు నందు దరఖాస్తులను సమర్పించవలెను. విద్యార్హతలు, పూర్తి వివరాల కోసం వెబ్ సైట్ http://kurnool.ap.gov.in// ను పరిశీలించగలరు.

13/2/24

జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి మరియు సాధికారత అధికారిణి,

13/02/2024 కర్నూలు జిల్లా.